# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 60, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -18 - మే - 2025

## తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో ' కొత్త పార్టీ'!

ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు

మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన




కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు

ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు

రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం

గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు

## కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో

కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల

ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం



2లో

కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే

## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

## రూ. 770 కోట్ల మేర దెబ్బ

పాకిస్థాన్‌కు టర్కీ మద్దతుతో భారతీయుల ఆగ్రహం



2లో

టర్కీలో భారతీయ వివాహ వేడుకలు తగ్గుముఖం

సుమారు 90 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్న టర్కీ



2

## భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం

వణికిపోయిన దాయాది పాకిస్థాన్

అయితే, తమకు జరిగిన నష్టం జరగలేదని ఇన్నాళ్లు బుకాయించిన పాక్

భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని తాజాగా చెప్పిన పాక్

# రైతులకు చంద్రన్న గిఫ్ట్

- ప్రతీనెల 3వ శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు పిలుపు
- ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలి
- అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం

కర్నూలు: రైతన్నలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సొమ్ములకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌కు సీఎం వెళ్లారు. అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించండని ఈ సందర్భంగా చంద్రబాబు రాష్ట్రప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతినెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు..




స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ మేరకు ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాలని ప్రజలకు సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతి మూడో శనివారం శుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మెచ్చుకునేలా రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు చంద్రబాబు చెప్పారు. కర్నూలులోని రైతుబజార్‌ను రూ.6 కోట్లు కేటాయించి ఆధునీకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. కర్నూలు ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఏం మాట్లాడారంటే.. "రాష్ట్రంలో 125 రైతు బజార్‌లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి మిగతా..2లో





## దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

- తెనాలిలో వివిధ కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్న వైనం
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు

అమరావతి: భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మిగతా..2లో




2లో

## ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదు

వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతాం

ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు

కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు

## నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

జేమ్స్ కోమీ తన హత్యకు కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపణ



'86 47' కోడ్‌తో కోమీ ఇన్‌స్టా పోస్ట్... ఆ తర్వాత డిలీట్

కోమీ ఒక "బ్యాడ్ కాప్" అని ట్రంప్ ఘాటు విమర్శ

అమెరికా : ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని మిగతా..2లో

## కేంద్రం అప్పగించిన బాధ్యతను

# సమర్థవంతంగా నిర్వర్తిస్తా

### అసదుద్దీన్ ఒవైసీ

- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం



హైదరాబాద్: పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు మిగతా..2లో




# ప్రతి మహిళకు ఆరోగ్య భద్రత

# SHGలకు ఏటా రూ.20 వేల కోట్లు

- రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుంది
- ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం

## కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం

హైదరాబాద్: రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన ఒక గుర్తింపు కార్డు జారీ చేసే విధానం అమలులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని చెప్పారు. వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి గారు "విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం"ను ప్రారంభించారు. కార్యక్రమం ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి గారి సమక్షంలో మార్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. మిగతా..2లో



## ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలి
- ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదు
- హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోంది మిగతా..2లో

## ప్రపంచానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా ఉండాలి

### డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం

138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉంది

హైదరాబాద్: డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు



# నా హత్యకు కుట్రపన్నాడు ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

అమెరికా : ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేమ్స్ కోమీ ఒక 'బ్యాడ్ కాప్' (చెడ్డ పోలీసు అధికారి) అని ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జేమ్స్ కోమీ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో '86 47' అనే కోడ్‌ను పోస్ట్ చేసి, ఆ తర్వాత దానిని తొలగించారు. ఈ కోడ్‌కు "అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం" అనే అర్థం వస్తుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందిస్తూ, "ఆ కోడ్ అర్థం జేమ్స్ కోమీకి కచ్చితంగా తెలుసు. నన్ను హత్య చేయాలనేది అతని ఉద్దేశమని స్పష్టమవుతోంది. కోమీ సమర్థుడు కాకపోవచ్చు, కానీ ఆ కోడ్ అర్థం చేసుకునేంత తెలివి అతనికి ఉంది. దేశాధ్యక్షుడిని చంపాలని కోమీ పిలుపునిచ్చాడు" అని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలపై జేమ్స్ కోమీ స్పందించారు. తాను బీచ్‌లో షెల్స్ చిత్రాన్ని పోస్ట్ చేశానని, అధికారులు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఆ నంబర్లను హత్యలకు ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని, అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు రావడంతోనే పోస్ట్‌ను డిలీట్ చేసినట్లు కోమీ వివరణ ఇచ్చారు. కోమీ పోస్ట్‌పై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కోమీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, గతంలోనూ డొనాల్డ్ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో పెన్సిల్వేనియాలో దుండగుడి కాల్పుల్లో ట్రంప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లోరిడాలో గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి తుపాకీతో ఫెన్సింగ్ వద్దకు రావడం, మరో సమావేశం సమీపంలో ఏకే-47తో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్‌కు భద్రతను భారీగా పెంచారు. తాజా పరిణామాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది.

## కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

మొదటి పేజి తరువాయి

ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిషికాంత్ దుబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు.. రష్యా కీలక సూచన

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు తమ విభేదాలను పరిష్కరించుకునేందుకు చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని రష్యా సూచించింది. ఇదివరకే అమెరికా, చైనా వంటి దేశాలు ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, తాజాగా రష్యా కూడా ఈ జాబితాలో చేరింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని తాము ఆశిస్తున్నట్లు రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. "భారత్, పాకిస్థాన్ ప్రత్యక్షంగా శాంతి ఒప్పంద చర్చలు జరపాలి. ఈ విషయంలో ఇరు దేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. గతంలో 'ఆపరేషన్ సిందూర్' అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతుండటాన్ని అమెరికా స్వాగతించింది. ఇరు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని అనుసరించడాన్ని అభినందిస్తున్నామని అమెరికా అధికారులు వ్యాఖ్యానించారు. ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు కూడా ఆకాంక్షించారు. మరోవైపు, భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించిన చైనా కూడా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను సమర్థించింది. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది.

### ఉగ్రవాదం పైనే... భారత్ స్పష్టీకరణ

ఈ అంతర్జాతీయ సూచనలపై భారత్ స్పందిస్తూ, పాకిస్థాన్‌తో చర్చలు ద్వైపాక్షికంగానే జరుగుతాయని, అయితే ఆ చర్చలు ప్రధానంగా ఉగ్రవాదం పైనే ఉంటాయని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో చర్చలకు పాకిస్థాన్ కూడా సుముఖత వ్యక్తం చేసింది. శాంతి స్థాపన కోసమే ఈ ప్రతిపాదన చేస్తున్నామని, అయితే కశ్మీర్ అంశాన్ని కూడా చర్చల్లో తప్పనిసరిగా చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

# ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో భూగర్భ విద్యుత్ కు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం అక్కడున్న హైటెన్షన్ లైన్లను తొలగించాల ని సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. ఇవాళ సీఎం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నా రు. తొలుత సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 60 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణా ళికలను సిద్ధం చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవస రాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మార బోతుందని, డేటా సిటీగా మారబోతోందని, ఇందుకు అవసరమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేష న్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవా ని అన్నారు. ఇలా రాబోయే మూడేండ్ల వరకు విద్యుత్ అవసరాలను అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

# దేశంలో మొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం

అమరావతి: భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య పై అవగాహన పెంచుకోవాలని... మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు.

# ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

## కేసులు పెట్టి అరెస్టులు చేస్తే బెదిరిపోయేది లేదు

గుంటూరు: కేసులు పెట్టి అరెస్టులు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# భారత్ దెబ్బ... నిజం ఒప్పుకున్న పాకిస్థాన్

ఢిల్లీ: ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడితో అమాయకులైన 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ముష్కరులపై ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)తో పాటు పాకిస్థాన్‌లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు విరుచుకుపడ్డాయి. శత్రువుల కీలకమైన వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, భారత్ దాడులతో తమకు ఎలాంటి నష్టం జరగలేదని, పైగా విజయం సాధించామని బుకాయించిన దాయాది పాకిస్థాన్ ఎట్టకేలకు నిజం ఒప్పుకుంది. భారత మిస్సైల్స్ దెబ్బ తమకు తగిలిందని తాజాగా ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ నిజం బయటపెట్టారు. శుక్రవారం రాత్రి ఓ సభలో మాట్లాడుతూ... "మే 9-10 మధ్య అర్ధరాత్రి భారత్ దాడులు ప్రారంభించిన తర్వాత తెల్లవారుజామున 2.30 గంటలకు ఆర్మీ చీఫ్ జనరల్ మునీర్ నాకు కాల్ చేసి భారత్ బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు ఇతర ప్రాంతాలు దాడికి గురయ్యాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఏ స్థాయికి వెళ్లిందో అప్పుడే అర్థమైంది. ఆ సమయంలో పాక్ వైమానిక దళం సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించింది. మన ఎయిర్‌ఫోర్స్ దీటుగానే బదులిచ్చింది" అని పాక్ ప్రధాని వ్యాఖ్యానించారు.

# తిరుగుబాటు: ఆమ్ ఆద్మీ పార్టీలో ' కొత్త పార్టీ'!

## ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ ఏర్పాటు

ఢిల్లీ: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీలో అంతర్గత పోరు ఒక్కొక్కటిగా బయటపడుతోంది. తాజాగా ఆప్ లో ఎప్పట్నుంచో నివురుగప్పిన నిప్పులో ఉన్న వర్గ పోరు వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ)లో ఆప్ కు చెందిన కౌన్సిలర్లు తమ రాజీనామాలు ప్రకటించారు. తమకు అసలు పనే లేదని, ఇంకెందుకు కౌన్సిల్లరుగా ఉండటం అంటూ వారు రాజీనామాలు చేశారు. ఆప్ కు చెందిన 15 మంది కౌన్సిలర్లు రాజీనామాలు చేయడమే కాకుండా కొత్తగా ఓ పార్టీని ఏర్పాటు చేశారు. దీనికి ఇంద్రప్రస్థ వికాస్ పేరును పెట్టినట్లు రాజీనామాకు సిద్ధమైన ఆప్ కౌన్సిలర్ హిమానీ జైన్ స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా మాకు పని లేదు. కార్పోరేషన్ లో జరగాల్సిన పని ఏదీ జరగలేవు. మేము అధికారంలో ఉన్న సమయంలో కూడా ఏమీ చేయలేదు. కౌన్సిలర్లుగాఉండటం అనవసరం అని భావించే కొత్త పార్టీ పెట్టాం ' అని ఆమె స్పష్టం చేశారు. తాము ఆప్ లో ఉన్నామనే సంగతినే అధ్యక్షుడు కేజ్రీవాల్ మరిచిపోయినట్లున్నారని మరో కౌన్సిలర్ ముఖేస్ గోయల్ వ్యాఖ్యానించారు.

# కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన

ఢిల్లీ: దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్..

# రూ. 770 కోట్ల మేర దెబ్బ



ఢిల్లీ: పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టర్కీకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు 'బాయ్‌కాట్ టర్కీ' నిరసన చేపట్టారు. ఈ ప్రభావం టర్కీ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్రంగా పడనుంది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు టర్కీ ఒక ప్రధాన ఆకర్షణగా మారింది. అక్కడి ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు టర్కీలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ "భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం టర్కీకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోంది" అని తెలిపారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 25 కోట్లు) వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 68 కోట్లు) వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ టర్కీ పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది టర్కీలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల టర్కీ సుమారు 90 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 770 కోట్లు) ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. టర్కీతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు టర్కీ నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా టర్కీ కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి



హైదరాబాద్: పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం



మొదటి పేజి తరువాయి

"రాష్ట్రంలో 125 రైతు బజార్‌లు ఉన్నాయి. కాలక్రమంలో వాటిపై దృష్టి పెట్టలేదు. వీటిని ఆదర్శ రైతు బజార్‌లుగా తయారు చేస్తాం. 175 నియోజకవర్గాల్లో 175 రైతు బజార్‌లు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర, ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు అందిస్తాం. మూడో శనివారం ఎవరూ ఆఫీసుల్లో పని చేయొద్దు. ఆఫీసును శుభ్రం చేసి పచ్చని చెట్ల కింద విశ్రాంతి తీసుకోవాలి. వైజాగ్‌లో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవంను ప్రపంచం మెచ్చేలా యోగా డే నిర్వహిస్తాం. సెల్ ఫోన్ ప్రభావం వల్ల పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారు." అని చంద్రబాబు అన్నారు "ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి ఒక్కటీ విలువైనది. తడి చెత్త, పొడి చెత్త కాన్సెప్ట్‌ను తీసుకొచ్చి పవర్ గ్రిడ్‌కు శ్రీకారం చుట్టాను. ప్రస్తుతం ఇవి రెండు ఉన్నాయి. గత ప్రభుత్వం 84 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసింది. మంత్రి నారాయణకు అక్టోబర్ రెండో తేదీ నాటికి ఆ చెత్తను తొలగించాలని ఆదేశించా. ఇప్పటి వరకూ రోడ్లపై 54 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. మెప్మా డ్వాక్రా సంఘాలను సమన్వయం చేస్తా. సుధారాణి అనే మహిళ మిద్దె తోటలపై ప్రపంచ వ్యాప్తంగా విప్లవం తీసుకొచ్చారు. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రపంచానికి ఆడ బిడ్డల శక్తి ఏమిటో తెలియజేశాం. చెత్త నుంచి కంపోస్టు ఎరువులను తయారు చేసి రైతులకు సప్లై చేసే బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నా." అని చంద్రబాబు తెలిపారు. "జపాన్‌లో రోడ్లపై ఎక్కడా చెత్త కనపడదు. రోడ్లపై ఉన్న పేపర్లను ఇంటికి తీసుకెళ్లి డస్ట్ బిన్‌లో వేయడం సామాజిక బాధ్యత. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా చెరువులు శుభ్రం చేసి చెరువు చుట్టూ పచ్చదనం ఉండేలా చూస్తాం. అనంతపురం జిల్లాలో ఓడిఎఫ్ గ్రామాలు సక్సెస్ అయింది. దేశంలోనే ఎక్కడా లేనిది మన రాష్ట్రంలో త్వరలో పేదల సేవలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా. త్వరలోనే దీపం పథకం లబ్ధిదారులకు డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తాం. డిఎస్సీ ద్వారా 16500 ఉద్యోగాలు స్కూల్‌లు ఓపెన్ చేసే లోపు పూర్తి చేస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం ఇస్తాం. అని చంద్రబాబు చెప్పారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తా.. కానీ ప్రజలకు కష్టాలు రానివ్వను. కేంద్రం రైతులకు ఇచ్చే అమౌంట్కు సమానంగా మూడు విడతల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తాం. ఆగస్టు 15న ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. నేను రాయలసీమ బిడ్డనే. రాయలసీమను రతనాల సీమ చేయడమే నా లక్ష్యం. రాయలసీమలో ఒకప్పుడు ఫ్యాక్షన్ సంస్కృతి ఉండేది. దానిని కూకటివేళ్లతో పెకిలించా. దీనివల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడింది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా నాలుగు జిల్లాల్లో నాలుగు ఏయిర్ పోర్టులు లేవు. త్వరలోనే ఓర్వకల్లు మండలంలోని గ్రీన్ ఎనర్జీ సంస్థ నుంచి దేశ వ్యాప్తంగా కరెంటు సరఫరా కానుంది... మండు వేసవిలో కూడా రాయలసీమ చెరువుల్లో నీరు నిండుగా ఉంది. ఇది నా చొరవ. పోలవరం - బనకచర్ల అనుసంధానం గేమ్ చేంజర్ కానుంది. దీని ద్వారా రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీళ్లు, రైల్వే ట్రాక్ తీసుకొచ్చే బాధ్యత నాది. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 16 వార్డుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం." అని చంద్రబాబు వెల్లడించారు.

# కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం

మొదటి పేజి తరువాయి



"రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించింది. తెలంగాణ, వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధంచాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయింది. ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టింది. ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం. పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం. ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం. గతేడాది 20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి చెల్లించారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలి. ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం, ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సహాయం అందించడం కాదు. వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా సహాయం అందించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉంది. ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయి. 1967 లో చైనాతో, 1971 లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ గారు మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుంది" అని సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి గారు, వీహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### డి వడ్డిపల్లి డిజిటల్ అసిస్టెంట్ తాటిమళ్ల.

# వీరయ్య గుండెపోటుతో మృతి



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ తిరుపతి జిల్లా దక్కిలి మండలం మే 17: డి వడ్డీపల్లి గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తాటిమళ్ళ. వీరయ్య (43) గుండెపోటుతో శుక్రవారం అర్ధరాత్రి చనిపోయారు. వీరయ్య స్వగ్రామం దక్కిలి మండలంలోని డి ఉప్పరపల్లి గ్రామం ( గొల్లపల్లి) వారికి భార్య, ఓ బాబు ఉన్నారు. విధులు పట్ల అంకితభావంతో పనిచేయడమే కాక, సౌమ్యుడిగా, మృదుభాషిగా అందరితో కలిసిమెలిసి ఉండేవారని తన సహచర సిబ్బంది డి వడ్డీపల్లి గ్రామ ప్రజలు మాట్లాడారు. వీరయ్య మృతి పట్ల మండలంలోని గ్రామ సచివాలయం సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండల పరిధిలో పాల్వాయి జంక్షన్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. జంక్షన్ సమీపంలోని నర్సరీ సమీప కాలువ వద్ద ఓ మృతదేహం ఉందన్న స్థానికుల సమాచారం మేరకు వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో మృతదేహం పక్కన మద్యం, వాటర్ బాటిళ్లు, పురుగుమందు డబ్బా ఉండడంతో వ్యక్తి మద్యంలో పురుగు ముందు కలుపుకొని సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. వ్యక్తి వయసు 45 సంవత్సరాలు, నలుపు రంగు షర్టు, ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతునికి సంబంధించిన ఆధారాలు లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### రైతులు సాగునీటి పన్ను చెల్లించండి :

# తాసిల్దార్ సత్య శ్రీనివాసులు.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పంట సాగు చేసే రైతులు సాగునీటి పన్ను చెల్లించాలని రూరల్ తాసిల్దార్ సత్య శ్రీనివాసులు ఆదేశించారు. నంద్యాల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ వి.ఆర్.ఓ లతో సమావేశమై కేసీ కెనాల్, తెలుగు గంగ,బోరు,బావులు తదితర నీటి తడి,ఆరు తడి మెట్ట పొలా కలిగినటువంటి రైతులు ప్రతి ఒక్కరీ నుండి పన్ను వసూలు చేయాల వీఆర్వోలకు సూచించారు. 1430నుండి 1434 పసిలీల వరకు 6% వడ్డీ కలిపి పన్నులు వసూలు చేయాలని తాసిల్దార్ విఆర్ ఓ లను ఆదేశించారు. గ్రామ వీఆర్వోలు, వీఆర్ఏలు,తలారులు వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి 100% వసూళ్లకు కృషి చేయాలని తాసిల్దార్ సత్య శ్రీనివాసులుఆదేశించారు.ఈ కార్యక్రమంలో రూరల్ డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరావు, రూరల్ ఆర్.ఐ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

### నంద్యాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

# పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ ( శుభోదయం న్యూస్ ): ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ షాదికాన పక్కన ఉన్న ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు నేడు ప్రజలతో కలిసి నంద్యాలలో స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు . అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చనే ఆలోచనతో నంద్యాల ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు . అలాగే ఎండ ఎక్కువ ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీలైతే తప్ప ప్రజలు బయటికి రావద్దన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా , టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య , గోవింద నాయుడు , పబ్బతి వేణు , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు , మున్సిపల్ ఎంఈ గుర్రప్ప , ఏఈ లు , డిఇ లు మరియు మెప్మా సిబ్బంది , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### గయాజ్ పార్ధవదేహానికి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు. మధు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలోని 16వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకుడు గయాజ్ ఆకస్మిక మృతి చెందారు.మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వాళ్ళ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం అంతిమ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిరాజ్, గోరా, పటాన్ ఫరీద్, ఫజల్,గపూర్,జిలాని, షర్మిల ఠాగూర్, జంలేష్,జబ్బర్,అస్లాం, రామచంద్రారెడ్డి, లీలా, ఉత్తరాజి శరవణ కుమార్, మున్నా రాయల్, పెరుమాళ్, అట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరంగాయాత్ర ర్యాలీ



నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, మే 17 (శుభోదయం న్యూస్) : దేశభక్తి నినాదాలతో శనివారం మండల కేంద్రం నల్లచెరువు మార్మోగింది.ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీకి సంఘీభావం తెలుపుతూ భారీ తిరంగాయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.ఇందులో భాగంగా శనివారం మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులచే ఏపీ తిరంగాయాత్ర ఘనంగా నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు విద్యార్థులు,వివిధ పార్టీల నాయకులు, అధికారులు ఘనంగా తిరంగాయాత్ర ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పడి దేశభక్తి నినాదాలు తెలిపారు.స్థానిక బస్టాండ్ కూడలిలో ఏర్పాటుచేసిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ మహిళల సింధూరం తుడిస్తే ఏం జరుగుతుందో పాకిస్థాన్ దేశానికి ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ పేరుతో నిరూపించిందన్నారు.దేశంలో జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉద్వేగం ఉప్పొంగుతాయన్నారు. ఉగ్రవాదులు మన దేశం వైపు కన్నెత్తి చూడకుండా మన సైనిక దళాలు గట్టిగా జవాబిచ్చాయన్నారు.మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారని శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని తెలిపారు.దేశ రక్షణలో భాగంగా మురళి నాయక్ వంటి యువకులను స్ఫూర్తిదాయకమని కొనియాడారు.దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారన్నారు. దేశంలో జరిగిన ఉగ్రవాద దాడుల్లో పాకిస్తాన్ హస్తం ఉందని ఆరోపించారు.వారి దేశాన్ని వారు పాలించుకోలేక అభివృద్ధి చెందుతున్న భారత్లో మత కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.మన అభివృద్ధిని చూసి పాకిస్తాన్ అసూయతో రగిలిపోతోందని పేర్కొన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక వంటి వీరులు దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోడీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని ఇది కొత్త భారతమని పాకిస్తాన్ గ్రహించాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవికుమార్,ఎంపీడీవో రఘునాథ్ గుప్తా,ఈ ఆర్ డి శకుంతల, పోలీస్ సిబ్బంది, బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కార్తీక్,బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ డి.రఘునాథరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు వై.రఘునాథరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,బిజెపి మండల ఉపాధ్యక్షులు శంకరాచారి,బీజేపీ మండల కార్యదర్శి గోపాల్,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వెంకటరమణ,మండల బిజెపి మండల అధ్యక్షుడు కమ్మల వేమ నారాయణ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,బిజెపి మండల ఉపాధ్యక్షుడు శంకరాచారి,మండల కార్యదర్శి గోపాల్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎస్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, మే 17(శుభోదయం న్యూస్) :మండల వైద్యాధికారిణి అలేఖ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని కే. పూలకుంట గ్రామంలో శనివారం ఘనంగా స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. వడదెబ్బకు సంబంధించిన మందులు ఓఆర్ఎస్ ద్రావం వంటివి అందజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరము వాంతులు విరోచనాలు తల తిరగడం ఎక్కువగా చమట పోయడం వంటి లక్షణాలు కనబడితే వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం తీసుకుని సంబంధిత వైద్యశాలలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో తాహసిల్దార్ రవికుమార్,ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఏవో రామకృష్ణ ఈఓఆర్డి శకుంతల,వెలుగు ఏపిఎం రమణప్ప,సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సుధాకర్, సూర్యనారాయణ రెడ్డి ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కె. జె. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### చలివేంద్రం ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి కోటపాటి



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కే జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోట్ల గూడూరు గ్రామంలో పాదచరల మరియు వాహనదారుల దాహ రీత్యా సొంత నిధులతో చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, ఎంపీడీవో బ్రహ్మయ్య. పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, మరియు కూటమినేతలు పాల్గొన్నారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర కార్యదర్శి కోటపాటి

### ధన్యవాదాలు తెలిపిన పాకాల గ్రామ ప్రజలు



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండల బొట్లగూడూరు పంచాయతీ లో రామస్వామి పాకాల గ్రామమునందు ఎన్నికల ప్రచారం భాగంగా రామస్వామి గ్రామ ప్రజలు మంచినీటి సమస్య ను కోటపాటి జనార్దన్ దృష్టికి తీసుకెళ్లగా వారు కూటమి ప్రభుత్వం రాగానే మంచినీటి సమస్య లేకుండా చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు హామీలో భాగంగా శనివారం రామస్వామి పాకాల నందు బోరు వేయించి దానిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, అడుసుమల్లి ప్రభాకర్, గ్రామ ప్రజలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన

### చలివేంద్రాన్ని ప్రారంభించిన పువ్వాడి. యారవ




పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్ నందు మంచి నీటి చలి వేంద్రం మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రమా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో




మండల అభివృద్ధి అధికారి యల్. బ్రహ్మయ్య, జీ. అరవింద రెడ్డి మేడం గార్లు, అంగన్వాడీ సూపర్ వైజర్ గోళ్ళ పద్మజ, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు...కొండిశెట్టి రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, యస్.కె గౌస్ బాష, నర్సింగ్ సాంబశివరావు,యస్.కె నాయబ్ రసూల్,యస్.కె రసూల్(కావేరి),పందిటి హరీష్,సోమిశెట్టి శ్రీను,పంచాయతీ సిబ్బంది జీ. రత్నకుమార్, యస్.కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవో బ్రహ్మయ్య మరియు పంచాయతీ

### కార్యదర్శి అరవింద రెడ్డి ఆధ్వర్యంలో పువ్వాడి, యారవ



పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అదేశాలమేరకు! రాష్ట్రంలో ప్రతి నెలలో మూడవ శనివారం..."స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగాస్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు నిర్వహించారు.,మండల అభివృద్ధి అధికారులు, యల్. బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పామూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ చేయుట ,చలివేంద్రాలు ప్రారంభించుట, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయుట మొదలగు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అనివాళ్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు యస్.డి.ఆమీర్ బాబు,యస్.కె గౌస్ బాష, ఇర్రి కోటిరెడ్డి, నర్సింగ్ సాంబశివరావు, యస్.కె నాయబ్ రసూల్,పందిటి హరీష్, యస్. కె రసూల్(కావేరి),సోమిశెట్టి శ్రీను,యస్. డి ఖాదర్ బాష, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేయండి

### పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ ( శుభోదయం న్యూస్): ఏప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పిలుపునిచ్చారు. శనివారం విశాఖపట్నంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కదిరి బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిందని ఒక్క పెన్షన్ పథకం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ కేసులు బనాయించి కార్యకర్తలను, నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గాలలో పార్టీ పరంగా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకువస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లి సమన్వయం చేసి పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు.వార్డు నుంచి గ్రామస్థాయి మండల స్థాయి లో పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు .వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించడం తోపాటు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని చెప్పారు .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ గారు ,జిల్లా పార్టీ అధ్యక్షులు కె కె రాజు గారు ,విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ గారు, రాజ్యసభ సభ్యులు బాబురావు గారు,మాజీ ఎమ్మెల్యేలు ,నియోజవర్గ ఇన్చార్జిలు ,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐకెపి సెంటర్ ను తనిఖీ చేసిన సివిల్ సప్లై అధికారులు






వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలోని ఐకెపి సెంటర్ ను సివిల్ సప్లై అధికారులు మరియు రెవెన్యూ డి పి ఎం, ఏ ఈ ఓ కొనుగోలు కేంద్రమునకు హాజరై తనిఖీ చేశారు. ఇప్పటివరకు 28829 బస్తాలు,కొనుగోలు చేసినారు,27334 బస్తాలు ట్రాన్స్పోర్ట్ చేయనైనది మిగిలిన బస్తాలు1495 కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్నాయి ఇట్టి బస్తాలలో సుమారు 600 బస్తాలు తడిసినవి అడుగుభాగం మాత్రమే,ఈ బస్తాలు కూడా మిల్లులకు తరలించడం జరుగుతున్నది. రైతులు ఎవరు కూడా ఆ ధైర్యపడొద్దు ప్రతి గింజ కొనుగోలు చేస్తాము,అని తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయడం జరుగుతుంది,ఈ అకాల వర్షములకు తార్పాలెంకవర్ తో ధాన్యాన్ని జాగ్రత్తగా కప్పుకోవాలని రైతులకుసూచించడం జరిగినది.వెలువర్తి పిపిసి సెంటర్ లోనూ 80 మంది రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయడం జరిగింది.ఈ 65 మంది రైతులకు ధాన్యము డబ్బులు అనగా19416880-00 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ రోజా,డిటీ బాలమణి,ఏ ఎం జి నగేష్,డిపిఎం సునీల్ రెడ్డి, ఏఈఓ సాయి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి కూలీలకు ఉపాధి హామీపనులను కల్పించాలి -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):వలిగొండలో ఖాళీగా ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు వెంటనే భర్తీ చేసి పనులు లేక ఖాళీగా ఉంటున్న ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కూలీలతో నిరసన తెలియజేసి అనంతరం అందుబాటులో ఉన్న బిల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వలిగొండ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న వలిగొండ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ లేక కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ భర్తీ కోసం జిల్లా అధికారులు ఇచ్చిన ఆర్డర్ కాపీని అమలు చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్న వలిగొండలో మాత్రం ఉపాధి పనులు కల్పించకపోవడంతో అనేకమంది పేదలు వ్యవసాయ కూలీలు ఎలాంటి పనులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వలిగొండలోని కూలీలకు ఉపాధి కల్పించే విధంగా పనులను ప్రారంభించాలని గతంలో పనులు చేసిన కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో కూలీలు పోస్ట్ ఆఫీస్ మరియు మండల ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని వెంటనే జిల్లా స్థాయి అధికారులు స్పందించి కూలీలకు ఉపాధి పనులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కూలీలందరినీ సమీకరించి ఉపాధి హామీ మండల కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీగ్రామపంచాయతీ వార్డు సభ్యులు కూర శ్రీనివాస్ గర్దాసు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు ఆలకుంట్ల నరసింహ,వేముల లక్ష్మయ్య, కూలీలు దబ్బటి లక్ష్మి, కీర్తి జ్యోతి, కుక్కల జయమ్మ, రేగు మేడారమ్మ,నీలిగొండ జయమ్మ,పబ్బు పుష్ప, దేశబోయిన ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత.




ములుగు జిల్లా, నారాయణమూర్తి, ( శుభోదయం న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ సదస్సులు ఏర్పాటు చేసి ప్రతి పౌరుడికి రాజ్యాంగ చట్టం ప్రమాణికమణి తెలియజేయటానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలో ఈ నెల 25వ తారీకున రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ఏర్పాటు చేయనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండలంలో కాంగ్రెస్ పార్టీ, దళిత సంఘాలు, బిసి మైనారిటీలు ఈరోజు 17వ తారీకు ఉదయం 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ కార్యకర్తల సమావేశంలో ఉపన్యాసిస్తూ! భారత రాజ్యాంగం 77 ఏళ్లు గడిచిన 140 కోట్ల మందిని ఏకం చేస్తున్నది. ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా పాలనా వ్యవస్థను ఇప్పటికీ చెక్కుచెదరకుండా కాపాడుతుంది. భారత రాజ్యాంగం ఇంత గొప్పగా ఉన్నదంటే కేవలం అంబేద్కర్ గారి జ్ఞానశీలత, దీర్ఘ దృష్టి వలన చెక్కు చెదరకుండా ఉంది . రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే కుయుక్తులను తిప్పి కొట్టడానికి సమాజం ఏకం కావాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం25-05-2025 ఆదివారం కే.కే ఫంక్షన్ హాల్ లో జరుగుతుంది ఈ సదస్సుకు ప్రజలు వేలాదిగా తరలాలని సూచించడం జరిగినది. మాల మహానాడు మండల అధ్యక్షుడు మంచాల భూషణం మాట్లాడుతూ! తెలంగాణ ప్రాంతంలో దళితులను ఏకం చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 20 ఏళ్ల క్రితం అద్దంకి దయాకర్ మాల మహానాడు తరపున పోరాటం చేశాడు. మాలల అస్తిత్వమే కాకుండా అంబేద్కర్, పూలే, బుద్ధుడి విశాల దృక్పథంతో అణచివేయబడుతున్న ప్రతి కులానికి అండగా ఉంటూ సామాజిక సమస్యలపై పోరాటం చేసి గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలకు పురుడు పోశాడు. రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు అద్దంకి దయాకర్ అన్న వస్తున్నవేళ భారీగా ప్రజలు తరలి రావాలని ప్రసంగిస్తూ ముగించాడు. ఈ సమావేశం బి అండ్ ఆర్ గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, దళిత, బిసి నాయకులు కాల్వ సుందర్రావు, చిడెం శివ, సాధన పల్లి చిట్టిబాబు, సంఖ్య ఆదినారాయణ, గుండమల్ల కిరణ్, యన్నమల్ల రవి, లకు మల్ల మోహన్, తోట మల్ల నాగార్జున, పొందు భరత్ కళ్యాణ్, కాట మహేష్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తిరుమల శ్రీవారికి భక్తుల విరాళాలు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ తిరుమల దేవస్థానం నందు శనివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది అదేవిధంగా తెలంగాణ తిరుమల దేవస్థానంలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి బీర్కూర్ వాస్తవ్యులైన కీర్తిశేషులు కొట్టూరి అనసూయ గారి జ్ఞాపకార్థంగా భర్త కొట్టూరి వీరయ్య 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు మరియు దుర్కి వాస్తవ్యులైన దివిటి శ్రీనివాస్ యాదవ్ గారు 51000/ రూపాయలు విరాళంగా అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శాలువతో సత్కరించారు ఆలయ కమిటీ సభ్యులు భోగవల్లి అప్పారావు, నరసరాజు, ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు బాన్సువాడ లో ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బాన్సువాడ మాత శిశు ఆసుపత్రి లో ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రక్తదానం చేయడం వలన ఇద్దరు ప్రాణాలు కాపాడిన వారు అవుతారని, రక్తదానం ఎవరైనా చేయచ్చని రక్తదానం చేయడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని, ఎముక మధ్యలో కొత్త ఎర్ర రక్త కణాలు ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది, కేలరీలు బర్న్ అవుతాయి మరియు ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవచ్చు అని అన్నారు. కావున ఆసక్తి ఉన్నవారు 7386965601 ఈ నంబర్కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు ముఖ్యంగా యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొత్తపెల్లి జంటను ఆశీర్వదించిన పరకాల పట్టణం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ.. పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఒంటేరు రాజమౌళి-సునంద కుమారుడు పృథ్వీరాజ్ -సుజల ప్రియదర్శిని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ బొచ్చు సమ్మయ్య, బుచ్చు బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ఒంటేరు సుధాకర్, బొచ్చు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధనుర్బాంజనేయ స్వామి ఆలయంను దర్శించుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం రోజున శ్రీ ధనుర్బాంజనేయ స్వామి వారి ఆలయంను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.హనుమాన్ స్వాములకు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రామగుండంలో 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ద్వితీయ ప్రతిష్ఠాపన చేయబోతున్నట్లు తెలిపారు. దీనిద్వారా ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, భారతదేశం నలుమూలల ప్రజలు శ్రీ ధనుర్బాంజనేయ స్వామి వారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు. భక్తులంతా సమిష్టిగా పాల్గొని ఈ దేవస్థానాన్ని దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచేలా చేయాలని కోరారు.అంతేగాక, రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పర్యటించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అన్నారువి హబ్ (వీ హబ్ హైదరాబాద్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం"ను ప్రారంభించారుస్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహనా ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి సమక్షంలో మార్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలి. వారిని ఆర్థికంగా నిలబెట్టాలి. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించిందని అన్నారు. తెలంగాణ, వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధంచాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది అని,మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయింది. ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టింది అని అన్నారుఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం అని 600 బస్సులను వెంటనే తీసుకుని నడిపించాలి,అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం అన్నారు.రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించాం, పాఠాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించాం, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుమన్నారు. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నాం,వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం అని ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం అని తెలిపారు. స్వయం సహాయక సంఘాలసభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలి. ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సహాయం అందించడం కాదు. వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా సహాయం అందించవచ్చు పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉంది,ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయి అని 1967 లో చైనాతో, 1971 లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ గారు మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుంది అని సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి వివరించారు వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.??

## అన్నదాత అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మొగుదాల రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌటుప్పల్ మున్సిపాలిటీ



చౌటుప్పల్ మే 17 శుభోదయం న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నదాతల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుంది రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత కోమిటిరెడ్డి వెంకటరెడ్డి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్లు రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తులు కాబట్టే రైతన్నలను రాజులను చేయాలని కష్టపడుతుంటే కొందరు స్వార్థ రాజకీయ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోమటిరెడ్డి బ్రదర్స్ ని విమర్శిస్తున్నారని మొగుదాల రమేష్ గౌడ్ అన్నారు కొందరు బి ఆర్ ఎస్ నాయకులు కావాలనే రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులకు చేసింది రైతుల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదు దొంగ ధర్నాలు, దీక్షలు చేస్తూ ఫోటోలకు ఫోజులుస్తుంటే రైతుల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారు ఈ విషయాలు ప్రజలు, రైతులు గమనిస్తున్నారు అని మొగుదాల రమేష్ గౌడ్ అన్నారు.

## ప్రభుత్వాలు మారిన రేషన్ కార్డులు ఇవ్వడం లేదు
## పోలోజు శ్రీధర్ బాబు
## బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ చౌటుప్పల్ మున్సిపాలిటీ



చౌటుప్పల్ మే 17 శుభోదయం న్యూస్: రాష్ట్రంలో వేలాది మంది పేదలు రేషన్ కార్డు లేక ఆకలితో బాధపడుతున్నారు. అర్హత ఉన్నా రేషన్ కార్డు మంజూరు కావడం లేదు. ఇకపోతే, అధిక ఆదాయాలు ఉన్న కొంతమంది మాత్రం రేషన్ బియ్యం కోసం ఆశ పెట్టుకుంటున్నారు ఇది అర్హుల హక్కులను హరించడమే అని పోలోజు శ్రీధర్ బాబు అన్నారు అనేకమంది వృద్ధులు, నిరుపేదలకు ఇప్పటికీ పెన్షన్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాల్లో ప్రభుత్వం తీవ్రంగా జోక్యం చేసుకొని, అర్హత ఉన్నవారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలి అసలైన పేదలకు రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలిపెన్షన్ లేని వారికి అర్హత ప్రకారం మంజూరు చేయాలి ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉండి నిధులు లేవని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది రానున్న రోజుల్లో తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి రావడం జరుగుతుంది అని పోలోజు శ్రీధర్ బాబు అన్నారు.

## కొత్తగూడెం సింగరేణి ఆఫీస్ లో డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపిన మద్దెల

### తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): ఈరోజు కొత్తగూడెం సింగరేణి హెడపీస్ లో తెలంగాణ కాంట్రక్టు కార్మిక సంఘము రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు ను మరియు జీఎం పర్సనల్ కిరణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన మరియు సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పైన సింగరేణి కార్మికులు అధికంగా పెరుగుతున్న సమయంలో కాంట్రక్టు కార్మికులకు కూడా ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది కాబట్టి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల రిక్రూట్మెంట్ పెంచాలని వాట్ బాయ్స్ కి మళ్ళీ మరొక అవకాశం కల్పించాలని అదే కాకుండా సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అందరికీ హాస్పటల్ ఫెసిలిటీ వారికి సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న తరుణంలో వీరికి కూడా ప్రతి ఒక్క కార్మికుడికి 26వేల రూపాయలు అందించాలని పండుగ మాస్టర్ పిహెచ్డి అమలు చేయాలని సింగరేణి క్వార్టర్స్ ని ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి సీనియార్టీ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి అమలు చేయాలని సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ యజమాన్యానికి వివరించడం జరిగింది.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మరో పథకం అమలుకు సిద్ధం

### దోడ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మునుగోడు నియోజకవర్గం



చౌటుప్పల్ మే 17 (శుభోదయం న్యూస్): ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు సర్వ సిద్ధం గత పాలకుల పాలనలో గిరిజన రైతుల పట్ల చిన్న చూపు పాదయాత్ర సమయంలో గిరిజన రైతుల బాధలు చూసి పథకం రూపకల్పనకు శ్రీకారం చుట్టిన నాటి సిఎల్పీ నేత,నేటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కులు పత్రాలు పొందిన గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంచడానికి ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం జీవో విడుదల ఈ పథకానికి 12,600 కోట్ల రూపాయల కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఈనెల 18లో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కు పత్రాలు పొంది ఉన్న 2.10 లక్షల మంది రైతులకు ఐదు సంవత్సరాలలో ఆరు లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ ద్వారా సాగునీరు అందించే విధంగా పథకం రూపకల్పన చేసిన ప్రభుత్వం.

## రామగుండం కార్పొరేషన్ పలు డివిజన్లలో పార్కుల సుందరీకరణ

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ




రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): దుర్గ నగర్ లో ఒకే చోట 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 50లక్షల 50 వేల తో 7 చోట్ల పార్క్ పనులను శంకుస్థాపన చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో పార్కుల సుందరీకరణ మరియు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ కలిసి పలు అభివృద్ధి పనులకు సామూహికంగా శంకుస్థాపన చేశారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం కల్పించేందుకు



పార్కులు ఎంతో అవసరమని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రజలకు విహారానికి, వ్యాయామానికి అనువైన వాతావరణం అందించేందుకు ఈ సుందరీకరణ పనులు ఉపయోగపడతాయని తెలిపారు. పర్యావరణ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అవసరమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే.. ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్దే ప్రభుత్వము ధ్యేయంగా పనిచేస్తుందని ప్రతి రైతును రాజు చేయడానికి నిరంతరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారము మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద పలు గ్రామాల రైతులకు జీనుగ విత్తనాలు, స్పింక్లర్స్ పంపిణీ చేసి, గ్రామంలో సీసీ రోడ్ల తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు గోపాన్ పల్లి గ్రామం మీదుగా కెనాల్ ద్వారా కోయిల్ సాగర్ నీళ్లు పోతున్న గోపాన్ పల్లి గ్రామ చెరువులకు చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో, ఎమ్మెల్యే స్పందించి గత పదేళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి గోపాన్ పల్లి గ్రామ చెరువుకు నీళ్లు తీసుకురాక పోవడం సిగ్గుచేటని... గత పదేళ్లు బిఆర్ఎస్ నాయకులు గోపాన్ పల్లి గ్రామానికి చేసిందేమి లేదన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గ్రామ చెరువులకు నీళ్లు తీసుకువస్తానని తెలియజేసి, అదేవిధంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.ముఖ్యంగా ఒక్క గోపన్ పల్లి గ్రామంలోనే 395 మంది రైతులకు 2 కోట్ల 89 లక్షల రుణమాఫీ చేశామని, గత సీజన్ లో బోనస్ కింద రైతులకు ఒక కోటి 18 లక్షల రూపాయలు వారి అకౌంట్లో వేశామని ఆయన తెలిపారు, ఈ సీజన్ లో గోపన్ పల్లి ఇప్పటికే 35700 బస్తాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం తో పాటు ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో రైతుల అకౌంట్స్ లో డబ్బులు వేశామని, త్వరలో బోనస్ డబ్బులు వేస్తామని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ఎగ్గొట్టిందని ఆయన తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మార్కెట్ చైర్మన్ కథలయ్య మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి సురేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బాబు శ్రీనివాస్ రెడ్డి అధికారులు అనాధికారులు మండల పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర నూతన జర్నలిస్టు సంఘం
# అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర నూతన జర్నలిస్టుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు షఫీ ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి కార్యవర్గ సభ్యులను శనివారం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి పనులకు వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులో సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంత ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమేష్ చారి, ప్రాణేష్ చారి, ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బేవినాహళ్లి లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం
# నిర్వహించిన డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం

హిందూపురం మండలం,బేవినాహళ్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దీపక్ కుమార్ మరియు సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిరహించారు. ఇందులో భాగంగా పశు వైద్య సహాయకులు డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గురించి ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛ ఆంధ్ర అనేది కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ అభియాన్ కు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని దీని ముఖ్య ఉద్దేశ్యం మన రాష్ట్రాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యంగా, మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తాయి నుండి, పట్టణాలు, అన్ని వర్గాల ప్రజల సహకారంతో శుభ్రతను కాపాడేందుకు ముందుకు వస్తున్నాయని, మలినాలు సక్రమంగా నిర్వహించడం, బహిరంగ మూత్ర మరియు మలవిసర్జన ను నివారించడం,పునర్వినియోగ పద్ధతులు ప్రోత్సహించడం వంటి అంశాలు ఇందులో భాగమని ప్రతి ఒక్కరి బాధ్యతగా మన నివాస పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఇంటి ఆవరణంలో మొక్కలను నాటుకుంటే అవి మనకు మంచి ఆహ్లాదాన్ని అందిస్తుందని మరియు మనం జీవించడానికి చాలా అత్యంత అవసరమని అంతేకాకుండా వాయుకాలుష్యం, ధ్వని కాలుష్యం తగ్గించి పరిసరాలను శుభ్రంగా ఉంచడమే కాకుండా,నేల ధరణిని కాపాడి వర్షాన్ని ఆకర్షిస్తా యని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి చెత్తను వేరు చేయాలని ఈ చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారి తీస్తాయని మన రాష్ట్రం పరిశుభ్రమైనప్పుడు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు, ప్రజల ఆరోగ్యం మెరుగుపడి మరియు భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని ఈ స్వచ్ఛత మన సంస్కృతి, మన బాధ్యతగా భావించి మనందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లినప్పుడు మాత్రమే ఈ లక్ష్యాన్ని సాధించగలం అన్నారు. చివరిగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మన బాధ్యత, మన గౌరవం అనే సంకల్పంతో మనం అందరం ముందుకు సాగుదాం అని డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం పిలుపునిచ్చారు. కార్యక్రమంలొ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎంజైరెగ్స్ పతకం కింద తయారై మంజూరైన, పశువుల నీటి తొట్టి మరియు నీటికుంట లను ప్రారంభచ్చవం ఎపిడి శివనందనాయక్,ఎపిఓ లలితకుమారి, బేవినాహళ్లి టీడీపీ అధ్యక్షులు మారుతి,గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది, ఎంపీటీసీ అశ్విని నాగరాజు,నాయకులు చంద్ర, సోమయ్య, నరసింహామూర్తి, ఆయకట్టు డైరెక్టర్ కే.గోపాలప్ప, బి. గోపాల్,వార్డు సభ్యులు శీను, అంజి, లక్ష్మన్న, మహిళా సంఘాల సభ్యురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తరు : బూడిద గణేష్

: శనివారం మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కానీ ఈ గ్రామంలో ఒక్క కూలి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అలాగే ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ మేట్ ఆర్ల సదానందం తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానంలో
## శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకం జరుగును

:తిరుపతి జిల్లా, గూడూరు ఆహ్లాదకర మైనవాతావరణంలోకనుమరాయకొండ పై వెలసియున్నశ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారసింహ స్వామివారి దేవ స్థానంలో శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం,ప్రత్యేక పూజలు జరుగుతాయి. మధ్యాహ్నం అన్నసంతర్పణ "అన్నదానం" జరు గుతుంది.ప్రతి శనివారం ఆలయం లోస్వామివారికి అభిషేకంప్రత్యేక పూజలు, అన్నదానం జరుగుతుంది. భక్తులు కోరిన కోర్కెలుతీర్చే కనుమ రాయకొండశ్రీ లక్ష్మి నారసింహస్వామి వారిని దర్శించి తరించాలని ఆలయ నిర్వాహకులు కోరా రు.శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం. కను మరా యకొండ అలిమిలి కుందకూ రు.

# సర్వ అరిష్టాలు నివారించే
# సుందరకాండ హెూమం - మహా పూర్ణాహుతి

గూడూరు, మే 17 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):తిరుపతి జిల్లా, గూడూరు.. 29 మార్చి నుండి 29 మే వరకు కొనసాగుతున్న షష్ఠగ్రహ కూటమి యొక్క ప్రభావం కారణం చేత ఏర్పడుతున్న ఏ ఇబ్బందులు మన పీఠ భక్తులకు కలగనివ్వకుండా సద్గురువుల శ్రీ విజయ దుర్గ పీఠాధిపతుల వారి యొక్క ఆదేశానుసారంగా గూడూరు లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం నందు ప్రతి నిత్యం సుందరాకాండ లోని సర్గలు రోజుకు ఒకటి చొప్పున హెూమం, పారాయణ కొనసాగుతున్నది. మే 29వ తారీకు ఉదయం సుందరకాండ సర్గాలన్నీ పూర్తి చేసుకుని మహా పూర్ణాహుతి నిర్వహించబడుతున్నది. కావున మీరందరూ తప్పనిసరిగా విచ్చేసి శ్రీ విజయ దుర్గ అమ్మవారి, హనుమంతల వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ విశేషమైన యాగంలో మీరు భాగస్వాములై అమ్మ కృపకు పాత్రులు కాగలరు.

## డిఆర్డబ్ల్యు, లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## 500మందికి ఈనెల 20వ తారీఖున జాబ్ మేళా

తిరుపతి జిల్లా, గూడూరు.. దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల, లక్ష్య పౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన స్థానిక డి.ఆర్.డబ్ల్యు కళాశాలలో ప్రఖ్యాత పరిశ్రమల ద్వారా 500 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి, వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని ప్రిన్సిపల్ హనుమంతరావు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేశారు. గూడూరు పట్టణంలోని స్థానిక డి.ఆర్.డబ్ల్యు కళాశాలలో ఈనెల 20వ తేదీన దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల, లక్ష్య ఫౌండేషన్ సంయుక్తంగా ప్రముఖ పరిశ్రమల ద్వారా 500 మంది నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గాయత్రి,ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్,లక్ష్య ఫౌండేషన్ ఇంచార్జ్ భానుచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో
# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది

తిరుపతి జిల్లా, గూడూరు పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ సెంటర్ ప్రాంతంలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా హీట్ ద బీట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి, ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ...ఎండల తీవ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే తమ పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు ఆహారం, నీరు అందిస్తూ వాటిని రక్షించాలని,వేసవికాలంలో ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులు అవగాహన కల్పించాలని తెలియజేశారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించి, ప్రజలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేసి, సి.వి.సి పార్కులో పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డి.ఎస్.పి గీతా కుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయకులు శీలం కిరణ్ కుమార్,పులిమి శ్రీనివాసులు,బిల్లు చెంచురామయ్య, రహీం,పేటేటి చంద్ర నీల్, నయుం, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21 దేవరకద్రలో ఉచిత కంటి పరీక్ష శిబిరము..

మండల కేంద్రంలో ఈనెల 21న కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరము నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో కంటి చూపు బాధితులు చూపు మందగించడం దగ్గర చూపు దూరపు చూపు కంటి పొరలు తో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 50 సంవత్సరాల పైబడ్డ వారు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కంటి నిపుణులచే పరీక్షలు నిర్వహించుకుని వారి సలహా సూచనలతో కంటి పొరలు ఉన్నవారికి కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి మహబూబ్ నగర్ తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. వారిని సొంత వాహనంలో తీసుకెళ్లి భోజన వసతులు కల్పిస్తారు. ఆపరేషన్ అనంతరం వారి వాహనంలో గమ్యస్థానానికి దేవరకద్ర గ్రామానికి తీసుకొని వస్తారు. ఈ అవకాశాన్ని కంటి చూపు బాధితులు వినియోగించుకోవాలని క్యాంప్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఓటర్ గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డ్ లేదా ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని రాగలరని తెలియజేయడమైనది. ఈ శిబిరము దేవరకద్ర గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడును. దేవరకద్ర గ్రామ ప్రజలు యువకుల ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించడం జరిగినది కావున మండల పరిసర గ్రామాల కంటి చూపు బాధితులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగలరని ఆయన కోరారు.

# ప్రత్యేక పూజలు చేసిన
# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మండల:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలోని హనుమాన్ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుమారుని హనుమాన్ మాలధారణ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామివారి పూజలో పాల్గొన్నారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ హనుమాన్ మాలధారణలో ఉన్న స్వాములతో కలిసి ఆంజనేయ స్వామికి పాలాభిషేకం,పూలహారాలు స్వాముల భజన మంత్రాల మధ్య శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు..ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

శుభోదయం
సంపాదకీయం

## వెనక్కి తగ్గిన అమెరికా - చైనా

### (విశ్లేషణ)

వేలంపాట తరహాలో అమెరికా, చైనాలు ఒకరిపై ఒకరు సుంకాలు పెంచుకుంటూ పోయిన వైనంతో బెంబేలెత్తిన ప్రపంచ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థలూ నేల చూపులు చూస్తున్న వేళ జెనీవా నుంచి సోమవారం ఒక చల్లని కబురు వినబడింది.ఆర్థికంగా ప్రపంచంలోనే ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఇరు దేశాలూ ప్రస్తుతానికి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాయన్నదే దాని సారాంశం. ఇది బుధవారం నుంచి అమల్లోకొచ్చి తొంభై రోజులపాటు... అంటే మూణ్ణెల్లపాటు అమల్లో వుంటుందనీ, రెండు దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సలహా యంత్రాంగం ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ ఉమ్మడి ప్రకటన వివరిస్తోంది.ఈ సలహా యంత్రాంగంలో చైనా తరఫున ఆ దేశ ఉపప్రధాని హెూ లిఫాంగ్ , అమెరికా తరఫున ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్, వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీయర్‌లుంటారు. మూర?త్వంలో ఎవరికెవరూ తీసిపోని ఈ రెండు పక్షాలూ చివరికేం చేస్తాయన్నది ఇంకా చూడాల్సేవున్నా ఇప్పటికైతే ఒక ముప్పు తాత్కాలికంగానైనా ఉపశమించిందని సంతోషించక తప్పదు. మొన్న జనవరిలో అమెరికాలో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ ప్రపంచాన్ని హడలెత్తిస్తూ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న వరస నిర్ణయాల్లో ఈ సుంకాల పెంపు వ్యవహారం అతి పెద్దది.గత నెల 2 నుంచి అమల్లోకొచ్చిన ఈ పెంపు చైనా మినహా వేరే దేశాలపై తాత్కాలికంగా ఆపేస్తున్నట్టు ట్రంప్ ఆ వెంటనే ప్రకటించారు. కానీ కోడెల పోట్లాటల మధ్య లేగల కాళ్లు విరిగినట్టు అమెరికా-చైనా సుంకాల యుద్ధంతో ప్రపంచమంతటికీ సమస్యలు తలెత్తాయి. తాజా ఒప్పందం పర్యవసానంగా అమెరికా విధించిన 145 శాతం సుంకాలు కాస్తా 30 శాతానికి తగ్గుతాయి.అలాగే అమెరికా దిగుమతులపై చైనా విధించిన 125 శాతం సుంకాలు 10 శాతానికి దిగొస్తాయి. ఈ వారం ఆఖరులోగా తాను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చిస్తానని ట్రంప్ చెప్పటం కూడా సంతోషించదగ్గది. చైనాతో సుంకాల విషయమై చర్చలు సాగుతున్నాయని ఆ మధ్య ట్రంప్ పదే పదే ప్రకటించగా చైనా ఖండించింది. చివరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు సాకారమయ్యాయి.చైనాను దెబ్బతీసే ఉద్దేశం తమకు మొదణ్ణించీ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇది స్వాగతించ దగ్గదే అయినా బడాయి మాటనే చెప్పాలి. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయటం సంగతలా వుంచి అమెరికాలోని తయారీరంగ పరిశ్రమలు ముడిసరుకులు దొరక్క ఇబ్బందులుపడుతూ దివాలా దశకు చేరాయి. ఉద్యోగాలకు కోతబెట్టాయి.వినియోగదారులు సైతం ఉత్పత్తులు అందుబాటులో లేకపోవటంతో పాటు, లభ్యమైన సరుకు ధర ఆకాశాన్నంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయి సతమతమవుతుంటే సరుకును రెట్టింపు, అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి రావటం వారిని కుంగదీసింది. చైనాలోనూ పరిస్థితి ఏమంత సజావుగా లేదు. అనేక కంపెనీలు మూతబడ్డాయి. కొన్ని సంస్థలు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులపై దృష్టి సారించాయి.ట్రంప్ అధికారంలోకొస్తూనే దేశంలో యువత ప్రాణాలు తీస్తున్న మత్తు పదార్థం ఫెంటానిల్ విచ్చలవిడిగా దొరకటంలో చైనా పాత్రవుందని ఆరోపిస్తూ ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20 శాతం అదనంగా సుంకాలు పెంచారు. గత నెల 2 నుంచి దానికి మరో 34 శాతం జోడించారు. ఇలా తమ నుంచి వెళ్లిన సరుకులపై 54 శాతం సుంకాలు విధించటాన్ని జీర్ణించుకోలేని చైనా దానికి ప్రతీ కారంగా అమెరికా దిగుమతులపై 34 శాతం మేర అదనపు సుంకాలు విధించింది.ఇక అక్కడి నుంచి ఇద్దరిమధ్యా 'చంపుడు పందెం' మొదలైంది. నిజానికి ట్రంప్‌కు ముందు ఫెంటానిల్‌తో చైనాకు లంకె పెట్టినవారెవరూ లేరు. అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఆయన దాన్ని ఎక్కువచేసి చూపారు. మొత్తానికి అమెరికా 145 శాతం, చైనా 125 శాతం సుంకాల దగ్గర ఆగాయి.ఇప్పుడు కుదిరిన ఒప్పందం పర్యవసానంగా గంపగుత్తగా అన్ని రకాల సరుకులపైనా సుంకాలు తగ్గిపోవు. చైనా సరుకులపై అమెరికా విధించిన 30 శాతం సుంకాలు కొనసాగుతాయి. అలాగే విద్యుత్ వాహనాలు, ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఇంతకన్నా ఎక్కువగానే సుంకాలున్నాయి. అవన్నీ గత కొన్ని సంవత్సరాల్లో విధించినవి కనుక ఈ ఒప్పందం వాటి జోలికిపోదు.అవతలిపక్షం నుంచి ఎలాంటి రాయితీలూ పొందకుండా, తమకనుకూలమైన ముగింపు వైపుగా చర్యలేమీ కనబడకుండా ఒప్పందానికి రావటం బలహీనతను సూచిస్తుంది తప్ప బలాన్ని కాదు. ప్రస్తుత ఒప్పందం వ్యూహాత్మకమైనదని చెప్పుకున్నా, మున్ముందు దేశానికేదో ఒరుగుతుందని అంటున్నా... అధిక సుంకాల మోత నుంచి వెనక్కి తగ్గమని ట్రంప్‌పై దేశంలో అన్నివైపుల నుంచీ ఒత్తిళ్లు వచ్చాయన్నది వాస్తవం.నిరుటి గణాంకాలు గమనిస్తే రెండు దేశాలూ వాణిజ్య పరంగా పరస్పరం ఆధారపడినవేనని తెలుస్తుంది. చైనా ఎగుమతుల్లో అమెరికా వాటా 12.9 శాతం. అలాగే అమెరికా మొత్తం ఎగుమతుల్లో చైనా వాటా 14.8 శాతం. కెనడా, మెక్సికోల తర్వాత స్థానం చైనాదే. అధిక సుంకాల యుద్ధం చివరకు ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుందని, ఉత్పత్తుల కొరతను సృష్టించి ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని... ఇదంతా చిట్టచివరకు అమెరికాను మాంద్యం ఊబిలోకి నెడుతుందని నిపుణులు మొదణ్ణించీ హెచ్చరిస్తూనే ఉన్నారు.సర్వజ్ఞుణ్ణని భావించేవారికి చెప్పటానికి ప్రయత్నించటం వృథా ప్రయాస. ఏదైనా అనుభవంలోకొస్తే తప్ప తత్వం బోధపడదు. మొత్తానికి ఈ చర్చల వల్ల ఇప్పటికైతే అర్థవంతమైన పరిష్కారం లభించలేదు. మున్ముందు ఏమవుతుందన్నది రెండు దేశాల విజ్ఞతకూ పరీక్ష.

# దేశ భద్రత లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం.. ఎప్పుడంటే.






భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో భారతదేశ భద్రతే లక్ష్యంగా మరో అడుగు ముందుకు వేసి ఈనెల 18న ఉదయం 5.59 ని,, లకు శ్రీహరి కోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా EOS-09 అనే సాటిలైట్ విజయవంతం గా కక్షలోకి పంపనుంది. భారత దేశ రక్షణ రంగానికి దోహదపడే ఈ భూ పరిశీలన ఉపగ్రహం ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోటలో అన్ని సన్నాహాలు సిద్ధం చేసింది. రాకెట్ అసెంబ్లింగ్ భవనం వద్ద రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసి PSLV.. C61 రాకెట్ ను ప్రయోగ వేదిక వద్దకు విజయవంతం గా తరలించి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రోకు ఎంతో పేరు ప్రతిష్ఠలు తీసుకు వస్తున్న పిఎస్ఎల్వి లాంచ్ వెహికల్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా ఈవో ఎస్ జీరో నైన్ (EOS..09) RISAT-1B ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని పనులు పూర్తి చేశారు. పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ను నాలుగు దశలుగా శాస్త్రవేత్తలు నిర్మించారు. ఈ ప్రయోగం ద్వారా భారత దేశానికి చెందిన EOS-09 (RISAT-1B) CGU SAT, LEAP-1 అనబడే మూడు ఉపగ్రహాలను, అంతేకాకుండా US కు చెందిన PHOENIX SAT అదేవిధంగా POLAND దేశానికి చెందిన SOWA-1 ఉపగ్రహాలను 529 కిలోమీటర్ల ఎత్తున ఉన్న SUN SYNCHRONOS ORBIT సూర్యానువర్తన కక్ష లోకి ఈ ఉపగ్రహాలను విజయవంతం గా పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పనులు పూర్తి చేసి ఇస్రో 101 వ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు..అయితే గత ఏడాది చివరలో పిఎస్ఎల్వీ సి 60 రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత ఇన్నాళ్లకు ఇస్రో మరో pslv61 రాకెట్ ను షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ నెల 18న ఉదయం 5.59 నిమిషాలు కు ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించేందుకు ఇస్రో సర్వం సిద్ధమైంది. అయితే ఇస్రో 100 వ రాకెట్ ప్రయోగం ద్వారా జిఎస్ఎల్వి ఎఫ్ 15 ప్రయోగించి ఘనవిజయాన్ని సాధించి ఉంది.

ఇది ఇలా ఉంటే 101 వ రాకెట్ ప్రయోగం ద్వారా పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించి దేశ సరిహద్దుల్లో ఇటీవల నెలకొన్న కొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇస్రో ఈ నిఘా ఉపగ్రహమును అవసరాన్ని గుర్తించి చకచకా పనులు పూర్తిచేసి ఈ నెల 18వ తేదీన ఉదయం 5.59 ని,,లకు తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ pslv61 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ పనులను పూర్తి చేశారు .ఇస్రో ప్రస్తుతం 1710 కేజీలు బరువు కలిగిన ఈ ఓ ఎస్ 09 ఉపగ్రహంను ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశిత కక్ష్యలోకి పంపనుంది. EOS.09 పేరుతో ప్రయోగిస్తున్న RISAT..1B భూ పరిశీలన ఉపగ్రహం కూడా అత్యంత శక్తివంతంగా దేశ సరిహద్దు ప్రాంతాలను అందులో ఉగ్రవాద కదలికలను రాత్రి పగలు తేడా లేకుండా పసికట్టే సామర్థ్యం కలిగి ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో ఇస్రో దేశ రక్షణ కోసం కనీసం 52 నిఘా ఉపగ్రహాలను భూకక్షలోకి ప్రవేశపెట్టి భారతీయ రక్షణ రంగానికి విలువైన సేవలు అందించేందుకు ఇస్రో సైంటిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.. శత్రువుల పనితీరును పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు ,సైనిక కార్యకలాపాల సమయంలో త్రివిధ దళాలకు సాయపడేందుకు ఈ EOS-09 SAT ఉపయోగపడుతుందని ఇస్రో వర్గాలనుంచి సమాచారం. అందుకే ప్రస్తుతం ఈ EOS-09 ఉపగ్రహ ప్రయోగంపై దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఏది ఏమైనా ఈవో ఎస్ జీరో నైన్ ఉపగ్రహం ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూ ఉపరితలాన్ని అత్యంత స్పష్టతతో కూడిన హై రిజల్యూషన్ ఫోటోలను తీసి ఇస్రోకు పంపే సామర్థ్యం ఈ ఉపగ్రహానికి ఉంది .ఇందులో అమర్చిన సి బ్యాండ్ సింథటిక్ అపార్చర్ రాడార్ ప్రధాన ప్రత్యేకత కాగా ఈ రాడార్ సాయంతో పగలు లేదా రాత్రి అనే తేడా లేకుండా సునిసిత విశ్లేషణ చేసే సామర్థ్యం ఉపగ్రహంలోని ఉపకరణాలకు కలిగి ఉంటుంది .కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ పార్లమెంటు స్థాయి సంఘ సభ్యులు ఈ ఉపగ్రహాన్ని వీక్షించేందుకు శ్రీహరికోటకు వస్తున్నందున శ్రీహరికోటలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు .ఏది ఏమైనా ఈ PSLV-C61 రాకెట్ ప్రయోగం విజయవంతం అయితే దేశ రక్షణ రంగానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

# ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై విజయమే కాదు.. డబ్బు రూపంలో ఇండియాకు వేల కోట్ల లాభం! ఎలాగంటే..?






జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతూ భారత్ మే 6,7 తేదీల మధ్య రాత్రి పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో మొత్తం 9 స్థావరాలపై వైమానికి దాడులు చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ దాడులతో పాకిస్థానే కాదు భారత శక్తిని చూసి యావత్ ప్రపంచమే ఉలిక్కిపడింది. సహనంతో ఉండే దేశాన్ని గెలికితే ఎలా ఉంటుందో చూపించింది. అయితే ఉగ్రవాదులపై చేసిన ఈ దాడులకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులకు వంతపాడుతూ భారత్‌పై సైనిక దాడులకు ప్రయత్నించినా.. వాటిని భారత సైన్యం తిప్పికొట్టింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఆ విషయం పక్కనపెడితే.. ఆపరేషన్ సిందూర్‌తో ఏం సాధించాం అని ఆలోచిస్తే.. ప్రపంచ మానవాళికి ముప్పుగా మారుతున్న 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టిలో కలిపేశాం అని గర్వంగా చెప్పుకోవచ్చు. ఉగ్రవాదంపై భారత్ సాధించిన విజయంగా అభివర్ణించవచ్చు. అదే ఆపరేషన్ సిందూర్ ప్రధాన లక్ష్యం కూడా. అయితే.. కేవలం ఉగ్రవాదులపై విజయమే కాదు.. మంచి చేస్తే మరింత మంచి జరుగుతుంది అన్నట్లు ఇండియాకు వేల కోట్ల లాభం కూడా వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆపరేషన్ సిందూర్‌తో మన ఎయిర్ ఫోర్స్ సాధారణ పౌరులకు ఏమాత్రం నష్టం కలగకుండా కేవలం ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని.. గురి తప్పకుండా క్షిపణులు ప్రయోగించింది. అంటే టార్గెట్ మిస్ కాకుండా కచ్చితత్వంతో దాడులు చేసింది. అలాగే పాకిస్థాన్ ఎదురుదాడికి తిగితే.. వారి డ్రోన్లు, క్షిపణులను మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో తిప్పి కొట్టాం. భారత భూభాగంలో కూలిన డ్రోన్లు, క్షిపణుల ముక్కలను పరిశీలిస్తే.. %ూా%-15 క్షిపణుల ముక్కలు (చైనీస్ మూలం) "యిహా" లేదా "యెహా" అని పిలువబడే టర్కిష్-మూలం %ఖూాం%లు, దీర్ఘ-శ్రేణి రాకెట్లు, క్వాడ్‌కాప్టర్లు, వాణిజ్య డ్రోన్ స్వాధీనం చేసుకుని గుర్తించారు. అవి టర్కీ, చైనా తయారు చేసినవిగా తేలింది. అంటే.. ఆ దేశాల రక్షణా వస్తువులను, ఆయుధాలను భారత్ నాశనం చేసి.. వాటి కంటే శక్తివంతమైన ఆయుధ సామాగ్రి, డిఫెన్స్ వ్యవస్థ మన వద్ద ఉందని ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. అయితే వాటిలో కొన్ని మనం ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్నవి ఉన్నా.. మన స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న ఆకాశ్ వంటి డిఫెన్స్ వ్యవస్థ, తేజస్ వంటి యుద్ధ విమానాలు కూడా ఉన్నాయి. భారత్ సొంతంగా తయారు చేసుకున్న యుద్ధ సామాగ్రి బలమేంటో తెలిసిన ప్రపంచ దేశాలు మన నుంచి వీటిని కొనుగోలు చేసే అవకాశం పెరిగింది. గతేడాది రూ.23 వేల కోట్ల విలువైన డిఫెన్స్ ఎగుమతులు చేసిన భారత్, ఆపరేషన్ సిందూర్ కారణంగా అవి రూ.50 వేల కోట్లుకు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు దాదాపు రూ.24,000 కోట్ల రికార్డును దాటాయి. 2029 నాటికి ఈ సంఖ్యను రూ.50,000 కోట్లకు పెంచడం, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ ఎగుమతిదారుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.

మేక్ ఇన్ ఇండియా..

మేక్ ఇన్ ఇండియా చొరవ, ఆత్మనిర్భర్ భారత్ బలమైన ప్రోత్సాహం ద్వారా ఇండియా ఒక ప్రధాన రక్షణ తయారీ కేంద్రంగా అవతరించింది. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో స్వదేశీ రక్షణ ఉత్పత్తి రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు చేరుకుంది. అయితే 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు రూ.23,622 కోట్లకు పెరిగాయి. ఇది 2013%-%14 నుండి 34 రెట్లు ఎక్కువ. వ్యూహాత్మక సంస్కరణలు, ప్రైవేట్ రంగ ప్రమేయం, బలమైన పరిశోధన, అభివృద్ధి అధునాతన సైనిక వేదికల అభివృద్ధికి దారితీశాయి.

ధనుష్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ :

అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ , ప్రధాన యుద్ధ ట్యాంక్ అర్జున్, లైట్ స్పెషలిస్ట్ వాహనాలు, హై మొబిలిటీ వాహనాలు, తేలికపాటి పోరాట విమానం తేజస్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ , లైట్ యుటిలిటీ హెలికాప్టర్ , ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, ఆయుధ గుర్తింపు రాడార్ 3%ణ% టాక్టికల్ కంట్రోల్ రాడార్

సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో

డిస్ట్రాయర్లు, స్వదేశీ విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫ్రిగేట్లు, కార్వెట్‌లు, ఫాస్ట్ పెట్రోల్ నౌకలు, ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ మరియు ఆఫ్‌షోర్ పెట్రోల్ నౌకలు వంటి నావికా ఆస్తులు. రికార్డు స్థాయిలో సేకరణ ఒప్పందాలు, iDEX కింద ఆవిష్కరణలు, SRIJAN వంటి డ్రైవ్‌లు, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో రెండు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లతో ప్రభుత్వం ఈ వృద్ధికి మద్దతు ఇచ్చింది. (లైట్ కంబాట్ హెలికాప్టర్లు), ప్రచండ్ హెలికాప్టర్లు, (అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్‌కు ఆమోదం) వంటి కీలక కొనుగోళ్లు స్వదేశీ సామర్థ్యం వైపు మార్పును హైలైట్ చేస్తాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం వ్యూహాత్మక విజయాల కథ కాదు. ఇది భారతదేశ రక్షణ స్వదేశీకరణ విధానాలకు ధ్రువీకరణ. వాయు రక్షణ వ్యవస్థల నుండి డ్రోన్‌ల వరకు, కౌంటర్-యుఎఎస్ సామర్థ్యాల నుండి నెట్-కేంద్రీకృత యుద్ధ వేదికల వరకు, స్వదేశీ సాంకేతికత అత్యంత ముఖ్యమైన సమయంలో అందించింది. ప్రైవేట్ రంగ ఆవిష్కరణ, ప్రభుత్వ రంగ అమలు, సైనిక దృక్పథం కలయిక భారతదేశం తన ప్రజలను, భూభాగాన్ని రక్షించుకోవడమే కాకుండా 21వ శతాబ్దంలో హైటెక్ సైనిక శక్తిగా తన పాత్రను నొక్కి చెప్పడానికి వీలు కల్పించింది. భవిష్యత్ సంఘర్షణలలో, యుద్ధభూమి సాంకేతికత ద్వారా మరింతగా రూపుదిద్దుకుంటుంది. ఆపరేషన్ సిందూర్‌లో చూపిన విధంగా భారతదేశం సిద్ధంగా ఉంది, దాని స్వంత ఆవిష్కరణలతో సాయుధమైంది.

డ్రోన్ పవర్ వ్యాపారం

డ్రోన్ ఫెడరేషన్ ఇండియా , 550 కి పైగా డ్రోన్ కంపెనీలు, 5500 డ్రోన్ పైలట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ప్రముఖ పరిశ్రమ సంస్థ. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే DFI లక్ష్యం. ఇది ప్రపంచవ్యాప్తంగా భారతీయ డ్రోన్, కౌంటర్-డ్రోన్ టెక్నాలజీ రూపకల్పన, అభివృద్ధి, తయారీ, స్వీకరణ, ఎగుమతిని ప్రోత్సహిస్తుంది. DFI వ్యాపారాన్ని సులభతరం చేస్తుంది, డ్రోన్ టెక్నాలజీని స్వీకరించడాన్ని ప్రోత్సహిస్తుంది. భారత్ డ్రోన్ మహెూత్సవ్ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

# మళ్లీ విజృంభిస్తోన్న కరోనా.. రూపం మార్చుకుని అటాక్.. ఈ సారి చాలా డేంజర్..!



కరోనా మళ్లీ విజృంభించబోతోందా..? పాత శత్రువు కొత్త రూపం సంతరించుకుందా..? ఈ సారి వస్తే.. అంత ఈజీగా వదలదా.? 2019నాటి లాక్‌డౌన్ పరిస్థితులు రాబోతున్నాయా..? అంటే అవుననే సమాధానం వస్తోంది వైద్యనిపుణుల నుంచి. ఈసారి వచ్చేది మామూలు కరోనా వేరియంట్ కాదని.. దానితో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలూ వస్తున్నాయి. ఇప్పటికే మన పక్కదేశాలను కరోనా వైరస్ కమ్మేసింది. ఇక ప్రపంచాన్ని కుదిపేసుందుకు రెడీ అవుతోందన్న వార్నింగ్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే హాంకాంగ్, సింగపూర్‌లలో కోవిడ్ కేసులు గణనీయంగా పెరిగాయి. ఈ రెండు నగరాల్లోనే కాకుండా ఆసియాలోని ఇతర ప్రాంతాల్లో కూడా కొత్త కోవిడ్ వేవ్ భయాలు ఎక్కువయ్యాయి. వేసవి కాలం కొనసాగుతున్నప్పటికీ వైరస్ వ్యాప్తి చెందుతుండటం మరింత కలవరం పెడుతోంది. హాంకాంగ్‌లో కోవిడ్-పాజిటివ్ కేసుల శాతం రోజురోజుకూ పెరుగుతోంది. మే 3 నుంచి మరణాలతో సహా కేసులు అధిక సంఖ్యలో నమోదైనట్లు అక్కడి ఆరోగ్యశాఖ ప్రకటించింది. 7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న నగరంలో గత రెండేళ్లలో నమోదైన కేసులతో పోలిస్తే సంఖ్య తక్కువే అయినా, వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత అనారోగ్యం, ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య బాగా పెరిగిందని అధికారులు తెలిపారు. సింగపూర్‌లో కూడా.. ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మే 3 నుంచి వారంలో కొత్త కేసుల సంఖ్య అంతకు ముందు ఏడు రోజులతో పోలిస్తే 28 శాతం పెరిగి 14వేల200కు చేరుకుంది. రోజువారీ ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగింది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల కేసులు పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక చైనా విషయానికి వస్తే.. అక్కడి అధికారులు కూడా కోవిడ్ కేసుల పెరుగుదలను నిశితంగా పరిశీలిస్తున్నారు. చైనా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డేటా ప్రకారం, దేశంలో కోవిడ్ వ్యాప్తి గత సంవత్సరం వేసవిలో గరిష్ట స్థాయికి చేరుకున్నట్లుగానే ఇప్పుడు కూడా అదే దిశగా కొనసాగుతోంది. మే 4 వరకు ఉన్న ఐదు వారాల్లో ప్రధాన ఆసుపత్రులలో కోవిడ్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డేటా ప్రకారం సార్స్ కొవిడ్-2 పాజిటివిటీ రేటు 7.3% నుండి 5.0%కి తగ్గినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నాయి. ఈ వైరస్ కొత్త వేరియంట్ JN.1, వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్..VOI గా వర్గీకరించబడింది, 2025లో 16.3% సీక్వెన్స్‌లలో కనిపించింది వైరస్. అలాగే, LP.8.1, LP.1 వంటి వేరియంట్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నాయి. ఇక మన దేశంలో కూడా కేసులు మళ్లీ పెరుగుతున్నట్లు వార్తలొస్తున్నాయి. హాస్పిటల్ అడ్మిషన్లు, ముఖ్యంగా వృద్ధులు, ఇతర వ్యాధులతో బాధపడే వారిలో కొవిడ్ ప్రభావం తీవ్రంగా ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అపోలో హాస్పిటల్స్ విడుదల చేసిన "హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025" నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా 25 లక్షల మందిని పరీక్షించిన తర్వాత, శ్వాసకోశ సంబంధిత సమస్యలు, వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్నట్టు తేలింది. ఈ పరిస్థితి జనంలో భయాందోళనలను మరింత పెంచింది. సో..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

### నీట్ పరీక్ష ఫలితాలకు బ్రేక్..

# స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

**నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలకు బ్రేక్**
**మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే ఉత్తర్వులు**
**మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ కూడా తాత్కాలిక నిలుపుదల**
**పరీక్షా కేంద్రంలో కరెంట్ కోతపై విద్యార్థుల పిటిషన్**
**జూన్ 2కు విచారణ వాయిదా వేసిన మద్రాస్ హైకోర్టు**



దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో త్వరలో విడుదల కావాల్సిన ఫలితాల ప్రక్రియ నిలిచిపోయింది. వివరాల్లోకి వెళితే, మే 4వ తేదీన జరిగిన నీట్ యూజీ 2025 పరీక్ష సందర్భంగా ఒక పరీక్షా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఈ వివాదానికి కారణమైంది. సరైన వెలుతురు లేకుండానే పరీక్ష రాయాల్సి వచ్చిందని, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ 13 మంది విద్యార్థులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పరీక్ష నిర్వహణ ప్రక్రియ, దాని నిజాయతీ, సమగ్రతపై వారు పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, మధ్యప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఇండోర్ బెంచ్ కూడా నీట్ ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. దీంతో దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఫలితాలపై ఆందోళన నెలకొంది.

## దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం: జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్

**ఆపరేషన్ సిందూర్: కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు**
**పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరమన్న రాహుల్**
**జైశంకర్ వ్యాఖ్యల వీడియోను ప్రస్తావించిన కాంగ్రెస్ నేత**
**రాహుల్ ఆరోపణలను ఖండించిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో**
**జైశంకర్ అలా అనలేదని, తప్పుగా ఉటంకించారని పీఐబీ స్పష్టీకరణ**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద స్థావరాలపై దాడికి ముందు పాకిస్థాన్‌కు సమాచారం అందించడం నేరమని ఆయన ఆరోపించారు. ఈ చర్యకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఈ చర్య గురించి తెలియజేసిందని బహిరంగంగా అంగీకరించారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత వైమానిక దళం ఎన్ని విమానాలను నష్టపోయిందో అని ఆయన నిలదీశారు. "మన దాడి ప్రారంభంలోనే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం ఒక నేరం. కేంద్ర ప్రభుత్వం అలా చేసిందని విదేశాంగ మంత్రి బహిరంగంగానే ఒప్పుకున్నారు. దీనికి ఎవరు అధికారం ఇచ్చారు? దీని ఫలితంగా మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రశ్నించారు. ఈ పోస్టుతో పాటు, జైశంకర్‌కు సంబంధించిన ఒక పాత వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఆ వీడియోలో జైశంకర్, "ఆపరేషన్ ప్రారంభంలోనే మేం పాకిస్థాన్‌కు ఒక సందేశం పంపాం, 'మేము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నాం, మీ సైన్యంపై కాదు' అని చెప్పాం. కాబట్టి ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండే అవకాశం సైన్యానికి ఉంది. వాళ్లు ఆ మంచి సూచనను పట్టించుకోలేదు" అని చెప్పినట్లుగా ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత్ పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చిందని జైశంకర్ చెప్పారన్న వాదనలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తోసిపుచ్చింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టులో, మంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన మాటలను తప్పుగా ఉటంకిస్తున్నారని స్పష్టం చేసింది.

### మీకు అనవసరం.. దూరంగా ఉండండి

# బ్రిటన్ ప్రధానిపై రష్యా ఫైర్

**ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణపై స్టార్మర్ అల్టిమేటంపై మాస్కో ఆగ్రహం**
**కాల్పులు ఆపకపోతే పుతిన్ మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న స్టార్మర్**
**స్టార్మర్ బెదిరింపులు బాధ్యతారహితమన్న రష్యా రాయబార కార్యాలయం**
**శాంతి చర్చల్లో బ్రిటన్‌కు సంబంధం లేదని స్పష్టం చేసిన రష్యా**
**గతంలో చర్చలను అడ్డుకున్నది లండనేనని మాస్కో ఆరోపణ**




ఉక్రెయిన్‌లో 30 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని, శాంతి చర్చలకు నిరాకరిస్తే అధ్యక్షుడు పుతిన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ చేసిన హెచ్చరికలపై రష్యా తీవ్రంగా స్పందించింది. స్టార్మర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రష్యా, యుద్ధాన్ని మరింత ఉద్ధృతం చేసేలా యూకే వ్యవహరిస్తోందని ఆరోపించింది. పుతిన్ ను మీరు బెదిరించలేరు... ఇది మీకు సంబంధం లేని విషయం... దూరంగా ఉండండి అని స్పష్టం చేసింది. ఈ మేరకు లండన్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. స్టార్మర్ చేసిన బెదిరింపులను 'బాధ్యతారహితమైనవి'గా రష్యా అభివర్ణించింది. అసలు శాంతి చర్చల ప్రక్రియలో బ్రిటన్ ప్రత్యక్ష భాగస్వామి కాదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా, గతంలో జరిగిన శాంతి చర్చలను అడ్డుకోవడం ద్వారా లండన్ నిరంతరంగా సంఘర్షణను రెచ్చగొడుతూనే ఉందని మాస్కో ఆరోపించింది. బ్రిటన్ అనుసరిస్తున్న రెచ్చగొట్టే ధోరణులు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని, దౌత్యపరమైన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని రష్యా తన ప్రకటనలో పేర్కొంది. ఇటువంటి వ్యాఖ్యలు ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను మరింత జటిలం చేస్తాయని, శాంతి స్థాపనకు ఏమాత్రం దోహదపడవని స్పష్టం చేసింది. తమపై వస్తున్న ఆరోపణల ద్వారా బ్రిటన్ తన తప్పును తానే అంగీకరిస్తున్నట్లుగా ఉందని రష్యా వ్యాఖ్యానించింది.

## మెట్రో రైలు ఛార్జీల పెంపు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ

**చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ**
**పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన**
**ప్రజా రవాణాను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలని విమర్శ**
**బెంగళూరు తరహాలో ఇక్కడ కూడా ధరలు పెంచి వ్యతిరేకత మూటగట్టుకోవద్దని హితవు**
**ప్రైవేటు కంపెనీల లాభాలు కాకుండా, ప్రజా ప్రయోజనాలే చూడాలని డిమాండ్**





హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని 11 మంది బీఆర్ఎస్ శాసనసభ్యులు నేడు ఈ లేఖను సీఎంకు పంపించారు. చార్జీల పెంపు నగరవాసులపై, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ లేఖలో, బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన మెట్రో రైలు సేవలను లక్షలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు తమ ప్రధాన రవాణా మార్గంగా వినియోగిస్తున్నారని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో టికెట్ ధరలను పెంచాలని చూడటం వల్ల, నిత్యం ప్రయాణించే వారిపై ఇది పెనుభారంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెట్రోల్, నిత్యావసరాల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజలపై ఈ పెంపు మరింత భారం వేస్తుందని అన్నారు. టికెట్ ధరలను రూ.10 నుంచి రూ.20 వరకు పెంచితే, ఒక సాధారణ ప్రయాణికుడి నెలవారీ ఖర్చు కనీసం రూ.500 నుంచి రూ.600 వరకు పెరుగుతుందని, ఇది కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తుందని వివరించారు. ప్రజా రవాణా వ్యవస్థల ప్రాథమిక ఉద్దేశం ప్రజలకు చవకైన, వేగవంతమైన, నమ్మకమైన సేవలు అందించడమేనని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ప్రజా రవాణా వ్యవస్థను దెబ్బతీసేలా ఉందని ఎమ్మెల్యేలు ఆరోపించారు. సింగపూర్, బెర్లిన్, టోక్యో వంటి అంతర్జాతీయ నగరాల్లో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇచ్చి ప్రజా రవాణాను ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఉన్న హైదరాబాద్‌లో కూడా ప్రజా రవాణాను బలోపేతం చేసి, తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ప్రైవేటు కంపెనీల లాభాల కోసం కాకుండా, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెట్రో నడవాలన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని హితవు పలికారు. టికెట్ ధరల పెంపు వల్ల ప్రయాణికులు ఇతర రవాణా మార్గాలను ఆశ్రయించే అవకాశం ఉందని, ఇది నగరంలో ట్రాఫిక్, కాలుష్య సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చోటల్లా మెట్రో ధరలను పెంచేందుకు విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోందని, బెంగళూరులో మెట్రో చార్జీలను 100 శాతం పెంచడంతో ప్రయాణికుల సంఖ్య 13 శాతం తగ్గిందని వారు ఉదహరించారు. తీవ్ర ప్రజా వ్యతిరేకత రావడంతో అక్కడి ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ధరల పెంపును వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గి, నగర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రజలకు అవసరమైన మార్గాల్లో నిర్దేశించిన మెట్రో రైలు ప్రాజెక్టులను రద్దు చేయడం ప్రజా రవాణా వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. ప్రస్తుతం ఉన్న మెట్రో రైలును సమర్థంగా నడపలేని ప్రభుత్వం, మెట్రోను విస్తరిస్తామంటూ చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నందున, మెట్రో ఛార్జీల పెంపు నిర్ణయాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ప్రైవేటు కంపెనీల లాభనష్టాల ప్రాతిపదికన కాకుండా, ప్రజా కోణంలో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే రాజధాని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ క్షమించరని తమ లేఖలో హెచ్చరించారు.

# జీడీపీ వృద్ధి 6.3 శాతం

**2025 సంవత్సరం అంచనాలు తగ్గించిన యూఎన్**
**పూర్వపు అంచనా 6.6 శాతం**
**వాణిజ్య ఉద్రిక్తతలు, అనిశ్చితుల ప్రస్తావన**




ఐక్యరాజ్యసమితి: భారత్ జీడీపీ వృద్ధి అంచనాలను 2025లో 6.3 శాతానికి తగ్గిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి (యూఎన్) ప్రకటించింది. అయినప్పటికీ వేగంగా వృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన తొలి అంచనాల్లో 2025కు భారత్ జీడీపీ 6.6 శాతం మేర వృద్ధి చెందుతుందని యూఎన్ పేర్కొనడం గమనార్హం. 2024లో భారత జీడీపీ 7.1గా ఉన్నట్టు తెలిపింది. ప్రభుత్వ మూలధన వ్యయాలు, వినియోగం బలంగా ఉండడానికితోడు సేవల ఎగుమతులు పటిష్ఠంగా ఉండడం ఆర్థిక వృద్ధికి మద్దతునిస్తాయని ప్రస్తావించింది. ఈ మేరకు 2025 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి తాజా నివేదికను విడుదల చేసింది. "అధిక స్థాయి వాణిజ్య ఉద్రిక్తతలు, విధానపరమైన అనిశ్చితులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సందిగ్ధ స్థితిలో ఉంది. ఇటీవల యూఎస్ టారిఫ్‌ల పెంపుతో తయారీ వ్యయాలు భారీగా పెరగనున్నాయి. ఇది అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థకు అవరోధం కల్పించడంతోపాటు ఆర్థిక గందరగోళాన్ని పెంచుతుంది"అని యూఎన్ నివేదిక పేర్కొంది.

ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఇంధనం, కాపర్‌కు అమెరికా టారిఫ్‌లు మినహాయించడంతో వీటిపై ప్రభావం తక్కువగా ఉంటుందని అంచనా వేసింది. అయినప్పటికీ ఈ రంగాలకు టారిఫ్‌ల మినహాయింపు తాత్కాలికమేనన్న విషయాన్ని గుర్తు చేసింది.

**2026లో 6.4 శాతం..**

భారత జీడీపీ 2026లో 6.4 శాతం మేర వృద్ధిని సాధించొచ్చని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. "భారత్‌లో బలమైన ఆర్థిక




కార్యకలాపాల నేపథ్యంలో నిరుద్యోగం నియంత్రణలోనే ఉంది. అయినప్పటికీ పని ప్రదేశాల్లో లింగ అసమానతలు కొనసాగుతున్నాయి. ఇది స్త్రీ, పురుషుల పరంగా మరింత సమాన అవకాశాల కల్పన అవసరాన్ని సూచిస్తోంది"అని యూఎన్ నివేదిక తెలిపింది. ఇక ద్రవ్యోల్బణం ఈ ఏడాది 4.3 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. గతేడాది 4.9 శాతం కంటే తక్కువని పేర్కొంది. 2025లో ప్రపంచ జీడీపీ 2.4 శాతం వృద్ధి చెందొచ్చని ఐక్యరాజ్యసమితి నివేదిక అంచనా వేసింది. 2024లో నమోదైన 2.9 శాతం కంటే తక్కువ. ఈ ఏడాది ఆరంభంలో యూఎన్ వేసిన అంచనాతో పోల్చి చూస్తే 0.4 శాతం తగ్గింది. 2026లో ప్రపంచ జీడీపీ వృద్ధి రేటు 2.5 శాతంగా ఉండొచ్చని పేర్కొంది.

అంతర్జాతీయంగా మారిపోయిన పరిణామాల నేపథ్యంలో జనవరిలో వేసిన అంచనా కంటే 0.4 శాతం తగ్గించాల్సి వచ్చినట్టు వివరించింది. ఇది మాంద్యం కాకపోయినప్పటికీ వృద్ధి రేటు తగ్గడం ఎన్నో దేశాలు, ప్రాంతాలపై ప్రభావం చూపిస్తుందని తెలిపింది. వాణిజ్యం, ఆర్థిక విధానాల్లో అనిశ్చితులు, అస్థిరతలు, భౌగోళిక ఉద్రిక్తతలతో కీలక పెట్టుబడుల నిర్ణయాలు వెనక్కి వెళ్లిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. అధిక రుణ భారం, నిదానించిన ఉత్పత్తి వంటి ఇప్పటికే ఉన్న సవాళ్లను ఇవి మరింత పెంచుతాయని.. ప్రపంచ వృద్ధి అవకాశాలను దెబ్బతీయొచ్చని పేర్కొంది. అమెరికా జీడీపీ వృద్ధి 2024లో 2.8 శాతంగా ఉంటే, 2025కు 1.6 శాతంగా యూఎన్ నివేదిక అంచనా వేసింది. చైనా జీడీపీ 4.6 శాతానికి తగ్గొచ్చని తెలిపింది.

# 28న పోలవరంపై ప్రధాని మోదీ సమీక్ష



హైదరాబాద్: పోలవరం జాతీయ ప్రాజెక్టు పనులపై ఈనెల 28న ప్రధాని నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించనున్నారు. భూసేకరణ, నిర్వాసితులకు పునరావాస కల్పన, పనుల పురోగతిని సమీక్షించి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఒడిశాల్లో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పబ్లిక్ హియరింగ్(బహిరంగ విచారణ) నిర్వహించడంపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపట్టిన ప్రాజెక్టులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను గైడ్ చేసేందుకు పీఎం ప్రగతి కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేపట్టారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ప్రాజెక్టులో 41.15 మీటర్ల ఎత్తు వరకూ నీటిని నిల్వ చేయడానికి వీలుగా 15,227.84 ఎకరాల భూమిని ఇంకా సేకరించాలి. పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయాలంటే 53,393.89 ఎకరాల భూమిని ఇంకా సేకరించాల్సి ఉంది. ప్రాజెక్టు పనులు ఇప్పటి వరకూ 60.78 శాతం పూర్తయ్యాయి. రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేయాలంటే.. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖతో కలిసి పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలి. ప్రాజెక్టు భూసేకరణ, నిర్వాసితులకు పునరావాస కల్పన పనుల్లో పురోగతిని సమీక్షించి, గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రప్రదేశ్ సీఎస్‌కు దిశానిర్దేశం చేయనున్నారు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల తమ ప్రాంతాలు ముంపునకు గురవుతాయని ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో కేసులు వేశాయి. ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయాలంటే ఆ మూడు రాష్ట్రాల అనుమానాలను నివృత్తి చేయాల్సి ఉంది. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలి. బ్యాక్ వాటర్ ప్రభావంపై నాలుగు రాష్ట్రాల సీఎస్‌లతో చర్చించి.. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించడంపై ప్రధాని మోదీ మార్గనిర్దేశం చేయనున్నారు.

# అమెరికా జైలు నుంచి ఖైదీలు పరారీ

**అమెరికాలోని న్యూ ఓర్లాన్స్ జైలు నుంచి 10 మంది ఖైదీలు పరార్**
**పరారైన వారిలో కొందరు హంతకులు కూడా!**
**సెల్‌లోని టాయిలెట్ వెనుక రంధ్రం చేసి పలాయనం**




అమెరికా: అమెరికాలోని న్యూ ఓర్లాన్స్ నగరంలో ఉన్న ఓ జైలు నుంచి అత్యంత చాకచక్యంగా పది మంది ఖైదీలు తప్పించుకున్న ఘటన సంచలనం సృష్టిస్తోంది. వీరిలో కొందరు హంతకులు కూడా ఉండటంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. జైలులోని ఓ సెల్‌లో ఉన్న టాయిలెట్ వెనుక భాగంలో భారీ రంధ్రం చేసి, దాని ద్వారా ఖైదీలు బయటకు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన నిన్న రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో జరిగినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, న్యూ ఓర్లాన్స్‌లోని ఓర్లాన్స్ పారిష్ జస్టిస్ సెంటర్‌లో విచారణ ఎదుర్కొంటున్న, శిక్షలు ఖరారు కావాల్సిన ఖైదీలను ఉంచుతారు. పరారైన ఖైదీల వయసు 19 నుంచి 42 సంవత్సరాల మధ్య ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సెల్‌లోని టాయిలెట్ వెనుక గోడకు రంధ్రం చేసిన ఖైదీలు, అక్కడి నుంచి బయటి గోడ ఎక్కి సమీపంలోని రహదారిపైకి చేరుకున్నారని సమాచారం. ఈ ఘటనపై జైలు అధికారులు తీవ్రంగా స్పందించారు. ఖైదీలు తప్పించుకోవడంలో జైలు సిబ్బంది సహకారం ఉండవచ్చని జైలు అధికారి హట్సన్ అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే పది మందిలో ఇద్దరిని తిరిగి అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ఎనిమిది మంది కోసం ముమ్మరంగా గాలిస్తున్నామని జైలు వర్గాలు వెల్లడించాయి. ఖైదీల పరారీకి సంబంధించిన నిఘా కెమెరా దృశ్యాలు కూడా విడుదలయ్యాయి. ప్రస్తుతం పరారీలో ఉన్న ఖైదీల కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటన అమెరికాలోని జైళ్ల భద్రతా వ్యవస్థపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది.